Digital, tmedia.net.in
# టీ-మీడియా
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 135
సంచిక : 249
పేజీలు : 3
మంగళవారం, మే 26, 2026
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

**-మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దులి**

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**టీ మీడియా,మే25, ఖమ్మం:**జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు,

మిగతా 4లో

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ పూర్తి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి**

**చెరువుకు గోదావరి జలాలు చేరాలి**

**టి మీడియా, మే 25, సత్తుపల్లి:**
ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.
సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అంకిత్,దివాకర్ టిఎస్, , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని అన్నారు .
1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు.







వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.

మిగతా 4లో

## భానుడి తాపానికి

# 'బతుకు' జీవుల విలవిల



**టీ మీడియా ,మే 25 ,కురవి :**
మండిపోతున్న ఎండలు.. రోడ్డున పడ్డ శ్రామిక జీవనం రాష్ట్రంలో ఎండలు నిప్పుల చెలిమిని తలపిస్తున్నాయి. ఉదయం 9 గంటలకే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలమవుతున్నాయి. ముఖ్యంగా రెక్కాడితే గాని డొక్కాడని పేదలు, రోజువారీ కూలీలు, చిరు వ్యాపారస్తుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. భానుడి భగభగలకు బతుకు బండిని లాగలేక శ్రామిక జీవులు విలవిలలాడిపోతున్నారు.

**హోటల్ కార్మికులు.. 'కలకలం' రేపుతున్న కడుపుకోత!**
సాధారణంగానే హోటల్ వాతావరణం వేడిగా ఉంటుంది.



మిగతా 4లో



## వినతులను సత్వరమే పరిష్కరించాలి..

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**టీ మీడియా,మే25, ఖమ్మం:**ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన కంచపోగు సురేష్ తన కుమారుడు అభిషేక్ కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని

మిగతా 4లో



## భక్తిశ్రద్ధలతో పుణ్యక్షేత్ర మహోత్సవాలు

**టీ మీడియా, మే 25,కూసుమంచి** :మండల పరిధిలోని పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో మహోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో జరుగుతున్న పుణ్యక్షేత్ర మహోత్సవాలలో ఖమ్మం మేత్రాసనం బిషప్ సెక్రటరీ ఫాదర్ విజయ్ కుమార్ దైవ ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రభువు పవిత్రాత్మ వరాలు దేవుని మహిమకోసం , సంఘ అభివృద్ధికోసం ప్రసాదించబడినవని తెలిపారు. దేవుడు తల్లి మరియ ద్వారా యేసుక్రీస్తును ఈ లోకానికి పంపించాడని, అలాగే తల్లి మరియమ్మ సమక్షంలో అపొస్తలులపై పవిత్రాత్మను పంపి చర్చిని స్థాపించాడని వివరించారు. పవిత్రాత్మ ద్వారా ఒక వ్యక్తిలో మార్పు సంభవిస్తుందని, అది మానవుడి వల్ల కాదు దేవుని కృప వల్లనే జరుగుతుందని చెప్పారు. పవిత్రాత్మతో నింపబడిన అపొస్తలుల వలె క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా ఉండాలని, పవిత్రాత్మ శక్తితో అపొస్తలుల మాదిరిగా అవిశ్రాంతంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.

**దివ్య పూజాబలి అనంతరం పాలేరు పుణ్యక్షేత్ర డైరెక్టర్**

రె. ఫా.కొమ్ము ఆంథోనీ భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్ర ఆవరణలో నిర్మించిన స్నానవాటికలు, టాయిలెట్స్, ప్రారంభించారు..

.ఈ కార్యక్రమంలో ఖమ్మం మేత్రాసనం కోశాధికారి .ఫాదర్ ఐజక్, ఫాదర్.కొమ్ము అంతోని, ఫాదర్ నవీన్, ఫాదర్.అశోక్, సిస్టర్ జెసింథ సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం రెండో రోజు వి జె ఫాదర్ టీ శౌరీ , తిరుమలయపాలెం విచారణ ఫాదర్ తుడుం తోమస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



## విద్యుత్ షాక్‌కు గురైన లైన్మెన్...

**స్పందించని విద్యుత్ అధికారులు.**

**కారేపల్లి ఆసుపత్రి వద్ద గ్రామస్తుల ఆందోళన**

**టీ మీడియా,మే25,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన లైన్మెన్ వెంకటేష్ విధి నిర్వహణలో తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు. సోమవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులు, దుమ్ము కారణంగా విద్యుత్ వైర్లు తెగిపోవడంతో వాటిని సరిచేసే పనుల్లో పాల్గొన్న వెంకటేష్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో ఆయన తీవ్ర గాయాలపాలయ్యారు.స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వెంకటేష్‌ను కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ప్రమాదం జరిగి గంటల వ్యవధిలో కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినంక కూడా విద్యుత్ శాఖకు చెందిన ఏ ఒక్క అధికారి కూడా ఆసుపత్రికి రాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేసిన సిబ్బంది పరిస్థితిని పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు మండిపడ్డారు.ప్రమాదానికి గురైన ఉద్యోగికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు బాధ్యులైన అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందిని అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన వెంకటేష్ ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వెహికల్ లో ఖమ్మం కు తరలించారు.

## గాలిదుమ్ము వాన భీభత్సం



**టి మీడియా, మే 25, కామేపల్లి** :కొంత సమయం క్రితం ముచెర్ల గ్రామం లో వచ్చిన అకాల గాలిదుమ్ము వాన కారణంగా సిరిపురపు రామయ్య (ప్రెసిడెంటు రామయ్య) ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసం అవ్వడం జరిగింది. గాలి బీబత్సానికి సిరిపురపు రామయ్య ఇంటి పైకప్పు పూర్తిగా గాలిలోకి లేచి కాస్త దూరంలో ఉన్నటువంటి సిరిపురపు సుధాకర్ ఇంటి మీద పడడం జరిగింది. ఈ ఘటన కారణంగా ఎవ్వరికీ ఎటువంటి గాయాలు అవ్వనప్పటికీ, సిరిపురపు సుధాకర్ ద్విచక్ర వాహనం ధ్వంసం అయింది. ఇంటి వెనుకు భాగం లోని రేకులు సైతం ధ్వంసం అయ్యాయి. పంచాయతీ వారు గమనించి సహాయ పడగలరని మనవి.

# యాప్ ఉంది, అయినా తిప్పలు తప్పవు



**-తహసీల్దార్ ఆఫీసుల్లో 'హార్డ్ (క్యాష్') దందా**

**-మొబైల్ అప్లికేషన్ మాటున మామూళ్ల పర్వం**

**టీ మీడియా,మే25, ఖమ్మం:**

తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాలన అంటూ చెప్పుకుంటోంది. క్షేత్రస్థాయిలో తహసీల్దార్ కార్యాలయాలు మాత్రం ఇంకా 'హార్డ్ కాపీ' కాదు, 'హార్డ్ క్యాష్' ఇస్తేనే పని జరిగే అడ్డాలుగా మారాయి.

**అసలు కథేంటి..**

పెన్షన్ కోసం ఆదాయ ధృవీకరణ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం కుల, నివాస ధృవపత్రాలు కావాలి. వీటి కోసం ప్రభుత్వం మీ-సేవ ఆన్‌లైన్ విధానం తెచ్చింది. సీసీఎల్ఏ ఆఫీస్ ధృవీకరణ మొబైల్ అప్లికేషన్ రూపొందించి, అన్ని స్థాయి వారలకు లాగిన్‌లు ఇచ్చింది.

**నిబంధన ఏం చెప్తోంది**

"మీ-సేవలో అప్లై చేసి, పత్రాలు అప్‌లోడ్ చేస్తే చాలు. భౌతికంగా ఏ కాగితం ఆఫీస్‌లో ఇవ్వొద్దు. అధికారులు అడగొద్దు" అని సీసీఎల్ఏ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. జిల్లా కలెక్టర్లు కూడా ఇదే మాట చెప్పారు.కానీ క్షేత్రంలో జరుగుతున్నది ఏంటి? "హార్డ్ కాపీ ఇవ్వాలి": మీ-సేవలో అప్లై చేసినా, "ఫైల్ కదలాలంటే జిరాక్స్‌లు తీసుకురా" అని."హార్డ్ క్యాష్ ఇవ్వాలి": హార్డ్ కాపీ ఇచ్చినా సరిపోదు. పని కావాలంటే క్యాష్ ఇవ్వాలి అనేది అన్‌స్పోకెన్ రూల్. రేటు ఎంత?: ఖమ్మం అర్బన్, రూరల్, కల్లూరు డివిజన్‌లలో ఆదాయ సర్టిఫికెట్‌కు ?2000, కుల ధృవీకరణకు ?3000, ఈ డబ్ల్యూ ఎస్ ,ఓబిసి సర్టిఫికెట్‌కు ?5000 వరకు దళారులు వసూలు చేస్తున్నారు. తహసీల్దార్ ఆఫీస్ బయటే బేరాలు.దళారుల రాజ్యం: ఆఫీస్ చుట్టూ జిరాక్స్ షాపులు, టైపిస్టులు అడ్డాగా ఈ దందా సాగుతోంది. "మాకు తెలిసిన సార్ ఉన్నారు, 2 రోజుల్లో ఇప్పిస్తాం" అని బహిరంగ వసూళ్లు. యాప్ ఎందుకు **పనిచేయడం లేదు?**

అసలు సమస్య అధికారుల నిర్లక్ష్యం. "మొబైల్ యాప్‌లోనే అంతా అవుతుంది, ఆఫీస్‌కు రావొద్దు" అని ప్రజలకు చెప్పడం లేదు. అవగాహన కల్పించడం లేదు. ఎందుకంటే జనం ఆఫీస్ చుట్టూ తిరిగితేనే కదా 'మామూళ్లు' రాలేది.

బాధితులు ఏమంటున్నారు?

"మా అబ్బాయి కాలేజీలో ఇ బి సిసర్టిఫికెట్ అడిగారు. మీ-సేవలో పెట్టినం. 15 రోజులు అయినా రాలేదు. ఆఫీస్‌కు పోతే 'సార్ లేరు, రేపు రా' అంటారు. చివరికి బయట దళారికి ?3000 ఇస్తే మర్నాడే వచ్చింది" అని లక్ష్మమ్మ కన్నీళ్లు పెట్టుకుంది.ప్రభుత్వం ఏం చేయాలి? బోర్డు పెట్టండి: ప్రతి తహసీల్దార్ ఆఫీస్ ముందు "హార్డ్ కాపీ అవసరం లేదు. ఎవరైనా డబ్బు అడిగితే




100కి కాల్ చేయండి" అని తెలుగులో పెద్ద బోర్డు పెట్టాలి.

**స్టింగ్ ఆపరేషన్**

ఎసిబి, విజిలెన్స్ అధికారులు సాధారణ పౌరుల్లా వెళ్లి సర్టిఫికెట్‌కు అప్లై చేయాలి. లంచం అడిగిన వాడిని సస్పెండ్ చేయాలి.యాప్ ట్రాకింగ్: దరఖాస్తు పెట్టిన 7 రోజుల్లో సర్టిఫికెట్ రాకపోతే తహసీల్దార్ నుంచి కలెక్టర్‌కు ఆటోమేటిక్ ఎస్ ఎం ఎస్ వెళ్లాలి. జవాబుదారీతనం పెంచాలి. రేవిన్యు అధికారి లాగిన్ ఆడిట్: ఎవరెవరు యాప్‌లో లాగిన్ అవ్వకుండా హార్డ్ కాపీలు తీసుకుంటున్నారో, వారిపై చర్యలు తీసుకోవాలి.

**టీ మీడియా హెచ్చరిక**

డిజిటల్ ఇండియా అంటే యాప్ చేయడం కాదు. ఆ యాప్ పేదోడికి పనిచేయాలి. లేకపోతే అది 'డిజిటల్ దోపిడీ' అవుతుంది. ప్రజలకు విజ్ఞప్తి: మీ-సేవలో అప్లై చేసిన తర్వాత ఒక్క పైసా కూడా ఎవరికీ ఇవ్వొద్దు. ఒక్క కాగితం కూడా ఆఫీస్‌లో ఇవ్వొద్దు.ఎవరైనా డబ్బు అడిగితే వీడియో తీసి కు టీ మీడియా వాట్సాప్‌కు పంపండి. మేము ప్రసారం చేస్తాం.7 రోజుల్లో సర్టిఫికెట్ రాకపోతే నేరుగా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు కంప్లైంట్ ఇవ్వండి.



## స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన

**మహిళాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత**

**టీ మీడియా,మే25,సింగరేణి(కారేపల్లి):** స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయటం ద్వారా మహిళ అర్థికాభివృద్ధి ని సాధించటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, భాగ్యనగర్‌తండా, పేరుపల్లి, ఎర్రబోడు సర్పంచ్‌లు బానోత్ హిరాలాల్, బానోత్ పద్మా, ఈసాల అలివేలు లు అన్నారు. సోమవారం భాగ్యనగర్‌తండా, పేరుపల్లి లలో గ్రామసమాఖ్య సంఘం భవనానికి ఎంపీడీవో, సర్పంచ్‌లు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మిస్తున్న స్త్రీశక్తి భవనాల ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం జీవో వడ్డీకే రుణాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ వైసఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, క్లస్టర్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, వార్డ్ సభ్యులు వాంకుడోత్ గాంధీ, సుమ, సంధ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, మల్లెల నాగేశ్వరరావు, బానోత్ రాందాస్, భూక్య రాంచందర్, బాబు, అప్పారావు,సెర్ప్ సిబ్బంది గౌస్ పాషా, అరుణ, బేగం కొనారి, నీలా, బుజ్జి స్థలదాతలు శంకర్, బుజ్జి, పంచాయితీ సిబ్బంది రాందాస్, అజ్మీర హేంచంద్ తదితరులు పాల్గొన్నారు.



## పెండ్లి పోలీసింగ్ కే ప్రాధాన్యత

**పోలీసులది బాధితుల పక్షమే**

**చట్టాలపై చైతన్యతోనే నేరాల అదుపు - సింగరేణి సీఐ సాగర్**

**టీ మీడియా,మే25,సింగరేణి(కారేపల్లి):** పోలీసులు ఎప్పుడు బాధితుల పక్షమే వహిస్తారని, రాజకీయ ఒత్తిడి ఉన్నా బాధితులకు అన్యాయం చేయబోమని సింగరేణి సీఐ ఎన్.సాగర్ అన్నారు.సోమవారం కారేపల్లిలోని సర్కిల్ కార్యాలయంలో జరిగిని విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ తాను ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తానని, పైరవీ కారులు, మధ్యవర్తుల అవసరం లేకుండానే తమ వద్దకు రావచ్చని తెలిపారు. వరంగల్ జిల్లా వాసిగా 2004 లో టీచర్‌గా ప్రారంభమైన తన కేరియర్ 2007లో ఎస్సైగా సెలక్ట్ అయి భద్రాద్రికొత్తగూడెం జిల్లా బోడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.పదోన్నతిపై సీఐ మొదటి పోస్టింగ్ రామగుండంలో చేసినట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగంలో ఊహించని సంఘటనలు జరుగుతుంటాయని వాటిని చాక్యచక్యంగా ఎదుర్కోవల్సి ఉంటుందన్నారు. కారేపల్లిలో ఉద్యోగం కత్తిమీద సాములాంటిదేన్నారు. జిల్లాలో ఇతర ప్రాంతాలలో పోలిస్తే ఇక్కడ పూర్తి కారేపల్లి పరిస్థితిలు వ్యతికంగా ఉన్నాయన్నారు.దొంగతనాలు నియంత్రణపై గట్టి నిఘా పెట్టామని ఇప్పటివరకు సింగరేణి సర్కిల్ పరిధిలో జరిగిన దొంగతనాలు ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు చేశారని తమ విచారణలో తేలిందన్నారు. కేసులలో పురోగతి కనిపిస్తుందని తెలిపారు. బాధితులకు న్యాయం దొరుకుతుందనే భరోసా ఇవ్వగల్గుతున్నామన్నారు.అందరి సహకారంతో నేరాల అదుపుకు కృషి చేస్తామన్నారు.

## స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతి

**టీ మీడియా,మే25, మణుగూరు** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక--మణుగూరు సరిహద్దుల్లోని చిక్కుడుగుంట బీటీపీఎస్ పరిధిలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూటీ అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొనడంతో మణుగూరు మండలం శేషగిరినగర్‌కు చెందిన వృతిక్ (20), తండ్రి పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో స్కూటీపై మరో ఇద్దరు యువకులు కూడా ఉన్నట్లు సమాచారం. వారిని అంబులెన్స్ ద్వారా మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## హృదయ విదారక ఘటన

### -మృతదేహం భుజాలపై

**టి మీడియా, మే 25, భద్రాచలం:** భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యంత హృదయ విదారకమైన సంఘటన చోటుచేసుకుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఓ వృద్ధుడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చనిపోతే కనీసం ఉచితంగా ఇవ్వవలసిన అంబులెన్స్ సైతం లేకపోవడం, లేదా ఇవ్వకపోవడంతో చనిపోయిన వ్యక్తిని తీసుకొని భుజాలపై వేసుకొని ఇంటికి వెళ్తున్న కుటుంబ సభ్యులను చూస్తే ఈ సమాజంలో మనం ఎందుకు బ్రతుకుతున్నామా అనేది అర్థం కాని పరిస్థితి. చనిపోయిన వ్యక్తి బాడీని అలా మోసుకు వెళ్తుంటే ప్రభుత్వ ఆసుపత్రి యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇటువంటి సంఘటనలు గతంలో ఇతర రాష్ట్రాలలో జరిగినప్పుడు అయ్యో అని బాధపడ్డాము. కానీ ఈరోజు అది మన వరకు వచ్చిందంటే ఈ ప్రభుత్వం, ప్రభుత్వంలోని అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసుపత్రి సిబ్బంది అంబులెన్స్ ఇవ్వకపోవడంతో మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో నివసిస్తూ వడదెబ్బతో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ మరణించిన కండె వెంకన్న(42) అనే వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రి నిబంధనల ప్రకారం మరణించిన వారిని ప్రభుత్వ అంబులెన్స్‌లో ఇంటికి పంపించాల్సి ఉన్నా, వెంకన్నను తరలించేందుకు అంబులెన్స్ ఇవ్వని ఆసుపత్రి సిబ్బందిదీంతో ప్రైవేట్ వాహనం మాట్లాడుకునే స్తోమత లేక, మృతదేహాన్ని భుజాలపై మోస్తూ ఇంటికి తీసుకెళ్లిన వెంకన్న కుటుంబ సభ్యులు.



## వైద్య చికిత్స నిమిత్తం ఆపన్నహస్తం

**టీ మీడియా, మే 25: ఖమ్మం :** ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ నిజాంపేట నివాసితుడు తల్లితండ్రులను కోల్పోయి సొంత కుటుంబీకులు అనే పదానికి దూరమై అనాథ జీవితాన్ని గడుపుతున్న లింగన బోయిన సొందు సైదులును విధి వక్రీకరించింది. రోజు కూలి పనీతో జీవనాన్ని సాగిస్తున్న తరుణంలో ఆకస్మికంగా వచ్చిన గుండెపోటు వెను వెంటనే తమ దూరపు బంధువులు చింతల విజయ, బోయిన నాగమణి, లింగన బోయిన అమల మానవీయ దృక్పథంతో నగరములోని ఆరోగ్య హాస్పటల్లో వైద్య చికిత్స నిమిత్తం డాక్టర్ని సంప్రదించగా పలు చికిత్సల అనంతరం ఓపెన్ హార్ట్ సర్జరీతో వారి గుండెకి శస్త్ర చికిత్స చేయాలని సూచించడం జరిగింది. ఈ చికిత్స నిమిత్తం దూరపు బంధువులు ఆర్థికంగా ఆదుకునే దాతలను సంప్రదించే క్రమంలోల్లా బి ఆర్ ఎస్ నాయకులు తోట రామారావుని కలిసి విషయాన్ని విసదీకరించిన పరిస్థితుల్లో చలించిన తోట రామారావులి సోమవారం స్థానిక ఆసుపత్రి ముఖ్య సిబ్బందితో మాట్లాడి ఈ పేదవాడి గుండెకు వైద్యం సజావుగా జరిగేటట్లు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేసి రోగికి మనోధైర్యాన్ని కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు బాధ్యతగా 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రేగుల రాంబాబు, జాలే చిన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో భారజల ఉద్యోగి మృతి



**టీ మీడియా,మే25, పాల్వంచ:** హెవీ వాటర్ ప్లాంట్ (భారజల కర్మాగారం)లో సైంటిఫిక్ అసిస్టెంట్ ఉద్యోగిగా పనిచేస్తున్న ప్రభాత్ కుమార్ (38)అనే వ్యక్తి రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. మృతుడు అశ్వాపురం మండలం గౌతమి నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. పాల్వంచలోని నవభారత్ సమీపంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా ప్రమాదం జరిగింది. ప్రభాత్ కుమార్ తను ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురెదురుగా వచ్చిన మరొక ద్విచక్ర వాహనం రెండు అదుపుతప్పి ఎదురెదుగా బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, సహోద్యోగులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

# ప్రజావాణిలో ఖాళీ కుర్చీలు

### ప్రజల్లో అసంతృప్తి

**టీ మీడియా,మే25,సింగరేణి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు శాఖల అధికారులు గైర్హాజరుకావడం ప్రజల్లో అసంతృప్తికి దారితీసింది. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి తక్షణ పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం జిల్లా మంత్రులు,ఉన్నతాధికారులు ప్రజాదర్బార్లు నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్న తరుణంలో,సింగరేణి మండలంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. వారంలో ఒక్కరోజు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి కూడా పలువురు మండల స్థాయి అధికారులు హాజరుకాకపోవడం వారి పనితీరుపై అనుమానాలకు తావిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. ప్రజావాణి సమయంలో కార్యాలయంలో ఖాళీ కుర్చీలు కనిపించడం, సమస్యలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు స్పందించకపోవడం మరింత విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని ప్రజావాణిపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





## గంగాదేవి గుట్ట పరిరక్షణకు గ్రామస్థుల వినతి

**టీ మీడియా,మే25,కారేపల్లి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోని గుట్టకింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను పరిరక్షించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం కారేపల్లి తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు ,ఎస్ఐ బైరు గోపి లను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం గంగాదేవి గుట్ట ప్రాంతంలో గోదాం పేరుతో సంబంధిత కాంట్రాక్టర్ అక్రమంగా మట్టి త్రవ్వకాలు చేపట్టి విక్రయిస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు గ్రామస్థులు మట్టి త్రవ్వకాలను అడ్డుకున్నప్పటికీ, మళ్లీ మళ్లీ త్రవ్వకాలు కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామానికి ఆనుకొని ఉన్న గంగాదేవి గుట్ట తమ ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న కాళికాదేవి విగ్రహం,సమ్మక్క గద్దెలు,గంగాదేవి విగ్రహాలకు ఆధారమైన మట్టిని తొలగించడం వల్ల అవి కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అక్రమ మట్టి త్రవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గుట్ట త్రవ్వకాలు ఆపకపోతే అఖిలపక్షాల సహకారంతో నిరంతర ఉద్యమం చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,లక్ష్మీనర్సు, తోగర శ్రీను తో పాటు గ్రామస్థులు,మహిళలు పాల్గొన్నారు.

## తీవ్ర వేసవి పరిస్థితుల కారణంగా

## యాజమాన్యం వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా,మే25, మణుగూరు**

తీవ్ర వేసవి కారణంగా కార్మికులు అస్వస్థత గురవుతున్నారని వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచంద్ర కు వినతి పత్రం అందజేశారు అనంతరం బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ వేసవిలో ఎండల దాటికి కార్మికులు తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మైన్ల వద్ద కాంపౌండర్ లేక ఫస్ట్ ఐడీర్ నియమించాలని, మంచినీటి సరఫరా, కూల్ వాటర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వర్కింగ్ ప్లేస్‌లో కార్మికులకు అందుబాటులో ఉంచాలని, డ్యూటీ సమయంలో ఎండ ప్రభావంతో అలసిపోతున్న కార్మికులకు రెస్ట్ బ్రేక్స్ ఇవ్వాలని, షెడ్లు, రెస్ట్ షెల్టర్లు, ఇతర వేసవి రక్షణ చర్యలు అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, కెసిహెచ్‌పి, ఓసి 4 ఓసి 2లలో డస్ట్ కారణంగా కార్మికులు ఇబ్బందులకు గురిఅవుతున్నారని డస్ట్ నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్ కార్మికుల రక్షణ, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, షిఫ్ట్ టైమింగ్స్ సడలించాలని గౌరవ సిఎండికి లెటర్ అందజేయడం జరిగిందని అన్నారు. కావున యాజమాన్యం వెంటనే కార్మికుల ఆరోగ్య పరిస్థితులు, రక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ పి. పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఏ.సురేందర్, బి.సురేందర్ రావు, పిట్ సెక్రటరీలు ఈసం శ్రీనివాసరావు, సాయి ప్రకాష్ చారి, గొప్ప సుధాకర్, చొప్ప సుధాకర్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

### -టీవివీపీ కమిషనర్ కి వినతిపత్రం

**టీ మీడియా ,మే 25, ఖమ్మం :** ఖమ్మం మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ ఎస్పీఎస్ ఎం డ హెచ్ డబ్ల్యు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ డీఎంఈ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులల్లో మరియు మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ మరియు సూపర్వైజర్స్ మరియు తదితర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు . అనంతరం టీవివీపీ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . సుదీర్ఘంగా రెండు దశాబ్దాలు కాలం పైబడి ప్రభుత్వ హాస్పిటల్లో సేవలు చేస్తున్న గుర్తింపు లేని జీవితాలు మావి . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 17,800 మంది కార్మికులు ప్రభుత్వ ఆస్పటల్ నందు శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తూ చాలీ చాలని జీతాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని దీనివల్ల కొన్ని కుటుంబాలు కూడా రోడ్డున పడ్డాయని రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య ఆవేదన వ్యక్తం చేశారు . అనేక అసుపత్రుల్లో జీతం ఇ.పి.ఎఫ్ డ ఇ.ఎస్.ఐ. అడిగిన వారిని సదరు కాంట్రాక్టు / ఏజెన్సీ దారులు కార్మికులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విధులకు రావద్దని హెచ్చరిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు . ఆసుపత్రుల్లో సమయపాలన లేకుండా ఓవర్టైం డ్యూటీ చేయిస్తున్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇసనపల్లి అంబేద్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ష జగదీష్ , కమిటీ కోశాధికారి బత్తుల మమత , గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు , రాధా , జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు అపర్ణ , హరీష్ , జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిలు భానుమతి , సైదాబీ , రమ్య , జిల్లా కమిటీ కోశాధికారి నాగ మల్లిక , జిల్లా కమిటీ ప్రత్యేక కార్యదర్శులు నాగేంద్ర , అచ్చారావు , మధు , నశ్రీన్ మరియు రాష్ట్ర కమిటీ మెంబర్స్ సిహెచ్ నాగమణి , ఎస్.కె జానీ బేగం , ఖమ్మం జిల్లా కమిటీ మెంబర్లు వసంత , కవిత , లక్ష్మి , లలిత , అనూష , ఇందిరా , శైలజ , నిర్మల , పద్మ , రెహానా , మహేష్ , అనిల్ , శ్రీలత , సీత , రమాదేవి , ముత్తమ్మ , వెంకటమ్మ , రేష్మ , షహనాజ్ , సీతారాములు , నాగరాజు , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బ తగలకుండా

నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వినతులను సత్వరమే పరిష్కరించాలి.

కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన పి.భవాని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు తన తాతగారికి సర్వే నెంబర్ 30 లో 9 ఎకరాల 38 గుంటలు భూమి ఉందని, అందులో నాలుగు ఎకరాల 38 గుంటల భూమి వేరే వ్యక్తి మీద పట్టా అయిందని అది రద్దు చేసి తమ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

**టీ మీడియా, మే 25 ,కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించిన చెస్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వహకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతల వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ ఐటిఐ నందు డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ సెలక్షన్ పోటీలలో జిల్లాకు చెందిన 92 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చెస్ క్రీడ వల్ల విద్యార్థులకు జ్ఞాపక శక్తి, లాజికల్ థింకింగ్, క్యాలిక్యులేషన్స్, పేషెన్సీ అభివృద్ధి చెంది వారు విద్యా రంగంలోనూ, వారి భవిష్యత్తులో మంచి విజయాలను సాధిస్తారన్నారు. అంబేద్కర్ ఐటిఐ డైరెక్టర్ కె.వేలన్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా చెస్ పోటీలు నిర్వహించడానికి అంబేద్కర్ ఐటిఐ ముందు ఉంటుందని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.గోపికష్ణ మాట్లాడుతూ వచ్చే నెలలో అండర్-13, అండర్-15 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలు ఎంపిక నిర్వహిస్తామని తెలిపారు.

**విజేతల వివరాలు...**

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలు వివరాలు

బాలికల విభాగంలో మొదటి స్థానం ఏ.ఆర్నాధన్వి, ద్వితీయ స్థానం మహిషా గాయత్రి, బాలుర విభాగంలో మొదటి స్థానం శ్రీవిహాన్, ద్వితీయం హితేష్, అండర్-17 బాలికల విభాగంలో మొదటి స్థానం జి.హర్షిత, రెండవ స్థానం అద్వైత ప్రదీక్షలు ఉన్నారు. బాలుర విభాగంలో మొదటి స్థానం బి.తనీష్, రెండవ స్థానం నిహాల్ కార్తికేయన్ గెలుపొంది రాష్ట్ర స్థాయిలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని చెస్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్. గోపికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రంజిత్ రాజు, రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి.జ్యోత్స్న, ఆర్బిటర్స్ అన్వర్, బి.శ్వజిత్ కృష్ణ, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని అన్నారు. రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని,

## ఆగస్టు 15లోపు

ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.

మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.

యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.

జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.

గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని అన్నారు . వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.

దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భానుడి తాపానికి

ఇక ఈ ముదురుతున్న ఎండల్లో హోటల్ కార్మికుల పరిస్థితి మరింత అగ్నిపరీక్షగా మారింది.

బొగ్గుల కొలిమిలో జీవితాలు: ఒకవైపు బయట 40 డిగ్రీలు దాటిన ఎండ, మరోవైపు హోటళ్లలో నిరంతరం మండే పొయ్యిలు, తందూరి భట్టీల మధ్య కార్మికులు ఊపిరాడక సతమతమవుతున్నారు.

తగ్గిన గిరాకీ -- కోత పడ్డ జీతాలు: ఎండల భయానికి మధ్యాహ్నం వేళల్లో జనం హోటళ్లకు రావడం బాగా తగ్గించేశారు. దీంతో వ్యాపారాలు మందగించి, యజమానులు కార్మికుల సంఖ్యను తగ్గించుకుంటున్నారు లేదా జీతాల్లో కోతలు విధిస్తున్నారు.

ఆరోగ్య సమస్యలు: గంటల తరబడి వేడి వాతావరణంలో పనిచేయడం వల్ల డీహైడ్రేషన్, వడదెబ్బ, చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు.

**చిరు వ్యాపారస్తులు.. రోడ్డుపై 'ఎండమావులు'!**

రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వారి పరిస్థితి ఈ వేసవిలో మరీ దయనీయంగా మారింది.

బోసిపోతున్న రహదారులు: మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోడ్లన్నీ కర్ఫ్యూను తలపిస్తున్నాయి. దీంతో పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులు అమ్మే చిన్న వ్యాపారులకు బోణీలు కావడం గగనమైపోతోంది.

కుళ్ళిపోతున్న సరుకు: ఎండ తీవ్రతకు తోపుడు బండ్లపై ఉన్న కూరగాయలు, పండ్లు గంటల్లోనే వాడిపోయి, కుళ్ళిపోతున్నాయి. పెట్టుబడి కూడా చేతికి రాకపోవడంతో అప్పులపాలు కావాల్సి వస్తోందని వారు కన్నీరుమున్నీరవుతున్నారు.

నీడ లేని బతుకులు: కనీసం తలదాచుకోవడానికి నీడ లేని చోట్ల వ్యాపారం చేసేవారు ఎండలోనే నిలబడి అనారోగ్యాల పాలవుతున్నారు.

**గృహ కార్మికులు.. 'ఇంటింటి' శ్రమకు ఎండల సెగ!**

ఇళ్లల్లో పనిచేసే మహిళలు (పనిమనుషులు), రోజువారీ కూలీల జీవితాలు ఈ ఎండల్లో మరింత భారంగా మారాయి.

సహనం నశిస్తున్న వేళ: ఒక ఇల్లు దాటి మరో ఇంటికి వెళ్లడానికి తీవ్రమైన ఎండలో నడవాల్సి వస్తోంది. మధ్యాహ్నం వేళల్లో ఇళ్లల్లో పనులు చేయడం, బట్టలు ఉతకడం, గిన్నెలు తోమడం వంటి పనులు శారీరకంగా వారిని తీవ్రంగా అలసటకు గురిచేస్తున్నాయి.

రవాణా ఖర్చులు భారం: ఎండ తీవ్రత తట్టుకోలేక నడవలేక, ఆటోలు ఎక్కితే వచ్చే అరకొర జీతం రవాణా ఖర్చులకే సరిపోతోందని గృహ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సెలవు పెడితే జీతంలో కోత: ఎండ దెబ్బకో, నీరసానికో ఒక్క రోజు పనిలోకి వెళ్లకపోతే యజమానులు జీతాలు కట్ చేస్తుండటంతో, ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని మరీ పనులకు వెళ్లాల్సి వస్తోంది.

**కథన సారాంశం / ప్రభుత్వానికి విన్నపం:**

ఎండల తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో పనిచేసే శ్రామికులకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చర్యలు చేపట్టాలి. ప్రతి కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, అసంఘటిత రంగ కార్మికులకు పని వేళల్లో మార్పులు చేసేలా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ఈ భానుడి తాపానికి మరికొన్ని బతుకులు బుగ్గిపాలయ్యే ప్రమాదం ఉంది.

## పోరాటం.... ఆగదు

### -అధ్యక్షురాలు : జయమ్మ

**టీ మీడియా, మే 25 ,కూసుమంచి:** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేంతవరకు తమ పోరాటం ఏమాత్రం ఆపేది లేదని ఐ కె పి వి వో ఏ కూసుమంచి మండల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షురాలు వడ్డే బోయిన .జయమ్మ స్పష్టం చేస్తూ, ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు. డిమాండ్స్ పరిష్కారం కోరుచూ చేస్తున్న శాంతియుత నెరవధిక సమ్మె సోమవారం నాల్గవ రోజు చెవిలో పువ్వు పెట్టుకొని వి వో ఏ ( గ్రామ దీపికలు ) లు తెలిపిన వినూతన .నిరసన విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ మహిళ సాధికారత లక్ష్యం లో భాగంగా నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా అపరిష్కృత సమస్యల గురించి ప్రభుత్వంకి ఇప్పటికే పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేదని ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేసేది కొండంత... ఇచ్చేది గోరంత .అన్నట్టుగా ప్రభుత్వం ఇచ్చే 5 వేల రూపాయలు. వేతనంతో పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ పోషణ భారమైందని, పెరిగిన ధరలకి అనుగుణంగా తమ వేతనాన్ని 26 వేల రూపాయల వరకు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని, అర్హులైన దీపికలకు సీసీ పదోన్నతి కల్పించాలని, 20 లక్షల రూపాయల వరకు సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. 58 జీవోను తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ, 5 వ రోజు మంగళవారం నిరవధిక సమ్మె భిక్షాటన తో



నిరసన తెలుపుతామని, అలాగే వంట వార్పు, మోకాళ్ళ పై నడక, ఇంకా వినూతనంగా తమ శాంతియుత నిరవధిక సమ్మె కొనసాగించనున్నట్లు ఆమె స్పష్టంగా చెప్పారు . తమ న్యాయమైన పోరాటానికి రాజకీయాలకి అతీతంగా అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని అధ్యక్షురాలు వడ్డే బోయిన జయమ్మ ప్రజలను కోరారు ఈ నిరవధిక సమ్మె కార్యక్రమంలో కూసుమంచి మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షురాలు దోమల రజిని, ప్రధాన కార్యదర్శి లోడిగా మంగతాయి, సహాయ కార్యదర్శి ఎస్.కె నసీమా, కోశాధికారి గోపే ప్రమీల, వి వో ఏ లు స్వరూప, అరుణ ,ఉషారాణి ,శ్రీదేవి, జయమ్మ ,మంజుల, బుజ్జి, కన్నె బోయిన రేణుక, పాల్గొన్నారు.